ప్రకాశం జిల్లా తేది:23.08.2025

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమైనదే కాక, ధైర్యం మరియు త్యాగానికి నిలువెత్తు నిదర్శనం

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 154 వ జయంతి సంధర్భంగా ఘన నివాళులర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపియస్ గారు

స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి బిరుదాంకితుడు స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి 154 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ గారు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు శ్రీ ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన అర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు గారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు 1872 ఆగష్టు 23 న ప్రకాశంజిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోదరాయుని పాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడినప్పటికీ, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించారు. లండన్ లో బారిష్టర్ పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, కేవలం ఒక న్యాయవాదిగా మాత్రమే కాకుండా, మద్రాస్ లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీషర్ల తుపాకీకెదురుగా గుండె చూపించి ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారని, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిదర్శనంగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడి స్వతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని, ఈ సంఘటన కేవలం ప్రకాశం గారి వ్యక్తిగత ధైర్యానికే కాకుండా, భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి కూడా ఒక గొప్ప చిహ్నంగా నిలిచిపోయింది.

ప్రకాశం పంతులు గారి జీవితం కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాలేదని, ఆంధ్ర రాజకీయాలలో వెలుగొందిన వ్యక్తులలో ప్రముఖుడని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో నిర్ణయక పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా

ప్రజాసేవకుడయ్యారని, ఆయన జాతికి చేసిన సేవలను గుర్తుగా *1972* డిసెంబర్ *5*న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని, అలాంటి మహనీయులైన ప్రకాశం పంతులు గారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు , ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










